# యోహాను వ్రాసిన రెండవ లేఖ

దేవుడు ఎన్నుకొన్న అమ్మగారికి, ఆమె సంతానానికి,
పెద్దనైన నేను వ్రాస్తున్నది ఏమనగా,
[2]మీ పట్ల నాకు నిజమైన ప్రేమవుంది. సత్యం
మాలో శాశ్వతంగా ఉంది కాబట్టే, నాకేకాకుండా సత్యం
తెలిసిన వాళ్ళందరికీ మీ పట్ల ప్రేమ ఉంది.
[3]తండ్రి అయిన దేవుడు, తండ్రి యొక్క కుమారు
డైన యేసు క్రీస్తు మనకు సత్యంతో, ప్రేమతో ఇచ్చిన
కృప, దయ, శాంతి, మనలో ఉండాలని కోరుతున్నాను.
[4]మీ సంతానంలో కొందరు, తండ్రి ఆజ్ఞాపించి
నట్లు నిజాయితీగా జీవిస్తున్నారని తెలిసి నాకు చాలా
ఆనందం కలిగింది. [5]అమ్మా! మొదటినుండి ఉన్న
ఆజ్ఞనే నేను మీకు వ్రాస్తున్నాను. కాని, క్రొత్త ఆజ్ఞను
వ్రాయటం లేదు. మనము పరస్పరం ప్రేమతో ఉండా
లని అంటున్నాను. [6]ఆయన ఆజ్ఞల్ని విధేయతతో
పాటించటమే ప్రేమ. మీరు మొదటి నుండి విన్నట్లు,
ప్రేమతో జీవించుమని ఆయన ఆజ్ఞాపించాడు.
[7]యేసు క్రీస్తు శరీరంతో రాలేదనే మోసగాళ్ళు
చాలామంది ఈ ప్రపంచంలో వ్యాపించారు. వాళ్ళు
మోసగాళ్ళు; క్రీస్తు విరోధులు. [8]పని చేయటంవల్ల
లభించే ఫలాన్ని వదులుకోకుండా జాగ్రత్త పడండి.
సంపూర్ణమైన ఫలం లభించేటట్లు చూసుకోండి.
[9]క్రీస్తు ఉపదేశాన్ని ఉల్లంఘించిన వానిపై దేవుని
అనుగ్రహం ఉండదు. ఆ ఉపదేశానుసారం నడుచుకొనే
వానిపై తండ్రి, కుమారుల అనుగ్రహం ఉంటుంది.
[10]ఈ ఉపదేశం తమ వెంట తీసుకురాకుండా మీ దగ్గరకు
వచ్చిన వాణ్ణి మీ ఇంట్లోకి రానివ్వకండి. అలాంటి
వాణ్ణి పలుకరించకండి. [11]ఎవరైనా అలాంటి వాణ్ణి
పలుకరిస్తే, ఆ పలుకరింపబడినవాడు చేసిన చెడ్డ
పనుల్లో భాగస్తుడౌతాడు.
[12]నాకింకా ఎన్నో విషయాలు వ్రాయాలని ఉంది.
కాని కాగితాన్ని సిరాను ఉపయోగించటం నాకు యిష్టం
లేదు. నేను మిమ్మల్ని కలిసి ముఖాముఖి మీతో మాట్లా
డటానికి ఎదురు చూస్తున్నాను. అప్పుడు మనకు
సంపూర్ణమైన ఆనందం కలుగుతుంది. [13]దేవుడు ఎన్ను
కొన్న మీ సోదరి యొక్క సంతానం,* వాళ్ళ అభి
వందనాలు మీకు తెలుపుతున్నారు.

---

* **సంతానం** అంటే సంఘానికి చెందిన సభ్యులు.